## ఎ.పి. (డి ఐ ఆర్ సిరీస్) సర్క్యులర్ నెం.1 (జూన్1, 2000)

## భారతీయ రిజర్వు బ్యాంకు

## విదేశీ మారక నియంత్రణ విభాగం

## కేంద్ర కార్యాలయం, ముంబాయి-400 001

ఎ.పి.(డిఐఆర్ సిరీస్) సర్క్యులర్నం. 1

జూన్ 1, 2000

ఎ.పి. (ఎఫ్ఎల్ సిరీస్) సర్క్యులర్ నం. 1

విదేశీ మారకంలో అధీకృత వ్యక్తులందరికీ

### విదేశీమారక నిర్వహణ చట్టం (ఫెమ), 1999

పూర్తి స్థాయి ద్రవ్యమార్పిడి దారులను, మే 16, 2000వ తేదీ నాటి ఎడి (ఎమ్ఎ సీరీస్) సర్కులర్ నం. 11 ను గమనించమని కోరడమైనది. అందులోని ఆదేశాలు యథాతధంగా ద్రవ్యమార్పిడి దారులకు వర్తిస్తాయనీ ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, ఎఫ్ఎల్ఎమ్, ఆర్ఎల్మెమ్ నిబంధనలకు వారు కట్టుబడి ఉండాలనీ ఆ సర్క్యులర్ లో సూచించడమైనది. ఫెమ 1999 ప్రకారం, వర్తమాన నిబంధనలను కిందివిధంగా సవరించడమైనది.

**ఆమోదించిన ప్రయోజనాలకు విడుదల చేయడానికి అనుమతించిన విదేశీమారకం పరిమాణం**

ఎ. ప్రస్తుతం బిటిక్యు (BTQ) (ఎఫ్ఎల్ఎమ్ పేరా 10) పరిధిలోఅనుమతించబడిన విదేశీ మారకం పరిమాణానికి ప్రతిగా, (నేపాల్, భూటాన్ మినహా) మరేదయినా దేశానికి ఒకటి లేదా ఎక్కువ ప్రయివేట్ సందర్శనల నిమిత్తం ఒక కాలెండర్ సంవత్సరంలో ఒక వ్యక్తికి యు ఎస్ $ 5000 లేదా తత్సమానమైన మొత్తానికి విదేశీమారకాన్ని ప్రస్తుతం అనుమతించడమైంది.

బి. ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ విదేశీ మారక శ్రేనులకు ప్రతిగా (ఎఫ్ఎల్ఎల్ పేరా 11) వ్యాపార ప్రయాణం కోసం, అక్కడ ఉండే కాలంతో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తికి యుఎస్ $ 25000లకు మించని విదేశీ మారకం విడుదలచేస్తారు.

**2. పత్రాలు సమకూర్చడం (డాక్యుమెంటేషన్)**

ఇక మీదట రిజర్వు బ్యాంకు విదేశీమారకం విడుదల చేస్తున్నప్పుడు ద్రవ్యమార్పిడిదారులు పరిశీలించవలసిన పత్రాలను నిర్ధారించకూడదని నిర్ణయించడమైనది. ఈ సందర్భంగా,

ద్రవ్యమార్పిడి దారులను విదేశీమారక నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999), సెక్షన్ 10, సబ్‌సెక్షన్ (5) ను గమనించమని కోరడమైనది. ఇది, ఎవరయినా ఒక వ్యక్తితరఫున విదేశీమారకంలో ఏదయినా లావాదేవీ చేపట్టడానికి ముందు అధీకృత వ్యక్తి, ఆ లావాదేవీలో చట్టంలోని నిబంధనలను లేదా దాని కింద జారీ చేసిన ఏదయినా నియమం, నిబంధన, ప్రకటన, ఆదేశం లేదా ఉత్తర్వుకు సంబంధించి ఏదయినా ఉల్లంఘన లేదా ఎగవేతకు ప్రమేయంలేదని లేదా లావాదేవీని అందుకోసం రూపొందించలేదని సముచితంగా సంతృప్తి చెందేవిధంగా ఆ వ్యక్తి ప్రకటన చేయవలసి ఉంటుంది మరియు తగిన సమాచారం ఇవ్వవలసి ఉంటుంది. లావాదేవీకి ప్రాతిపదిక అయిన సమాచారం లేదా పత్రాల రికార్డును రిజర్వు బ్యాంకు పరిశీలనకోసం ఉంచమని ద్రవ్యమార్పిడి దారుకు తెలియజేయడమైనది. పైన పేర్కొన్న క్లాజు, సదరు వ్యక్తి (దరఖాస్తుదారు) అలాంటి ఆవశ్యకాన్ని పాటించడానికి తిరస్కరిస్తే లేదా దానికి సంబంధించి అసంతృప్తికరమైన అనువర్తనను సాగించినట్లయితే, అధీకృత వ్యక్తి, సదరు లావాదేవీని చేపట్టడానికి లిఖితపూర్వకంగా తిరస్కరించవచ్చును. ఆ వ్యక్తి ఏదయినా ఉల్లంఘనం లేదా ఎగవేతకు పాల్పడవచ్చని విశ్వసించడానికి తగిన కారణాలున్నట్లయితే, రిజర్వు బ్యాంకుకు నివేదించవలసి ఉంటుంది.

3. ఎఫ్ఎల్ఎమ్‌లోని ఇతర నిబంధనలన్నీ వారికి వర్తిస్తూ ఉంటాయని ఎఫ్ఎఫ్ఎమ్‌సిలకు తెలియజేయడమైనది.

4. ఎఫ్ఎల్ఎమ్‌కు సవరణలను విడిగా జారీ చేయడం జరుగుతుంది. ఈలోగా అధీకృతవ్యక్తులు, ఈ సర్క్యులర్‌లోని విషయాలను సంబధితుల దృష్టికి తీసుకువెళ్లాలి.

5. ఈ సర్క్యులర్‌లోని ఆదేశాలకు విదేశీమారక నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999), సెక్షన్ 10 (4) మరియు సెక్షన్ 11(1) పరిధిలో జారీ చేయడమైంది. ఈ ఆదేశాలకు సంబంధించిన ఏదయినా ఉల్లంఘన లేదా వాటిని పాటించకపోవడం, ఈ చట్టం పరిధిలో నిర్ణయించిన జరిమానాలకు లోబడి ఉంటుంది.

మీ విశ్వసనీయుడు

బి. మహేశ్వరన్

చీఫ్ జనరల్ మేనేజర్